# గౌరవనీయ భారత ప్రధానమంత్రికి విజ్ఞాపన పత్రం

## బిఎస్ఎన్ఎల్‌ను రక్షించండి - భారతదేశాన్ని కాపాడండి!

శ్రీ నరేంద్రమోడిగారు,

గౌరవనీయ భారత ప్రధానమంత్రి

న్యూఢిల్లీ - 110 001.

గౌరవనీయ భారత ప్రధానమంత్రి గారికి,

డిపార్టుమెంటు ఆఫ్ టెలికం నుండి అక్టోబరు 2000 సంవత్సరంలో ప్రభుత్వరంగ సంస్థగా ఏర్పడిన భారత సంచార్‌నిగమ్ లిమిటెడ్ యొక్క సర్వీసులు మరియు ఆర్థికస్థితి గతులపై భారతదేశ ప్రజలమైన మేమందరం ఆందోళన చెందుతున్నాం. మాలో చాలామంది టెలికం సర్వీసులను డిఓటి కాలం నుండి కార్పొరేటీకరించబడిన బిఎస్ఎన్ఎల్ సర్వీసులనే ఇంకా వాడుతున్నాం.

గత కొద్ది సంవత్సరాలలో బిఎస్ఎన్ఎల్ యొక్క మార్కెట్ వాటా దాదాపు 10 శాతానికి పడిపోయిందనీ, సర్వీసుల నాణ్యత కూడా లోపించిందనీ, అవసరానికి తగినట్లుగా పరికరాల సరఫరా, అభివృద్ధి జరుగలేదనీ తెలుస్తోంది. బిఎస్ఎన్ఎల్ సర్వీసులనూ, పరికరాల సరఫరాను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రారంభమైన మొదటి తొమ్మిది సంవత్సరాలలో మొత్తం 48,000 కోట్ల లాభం ఆర్జించిన బిఎస్ఎన్ఎల్, 2009-10 నుండి గత నాల్గు సంత్సరాలుగా మొత్తం 28,000 కోట్లు నష్టంలో వుందని తెలుస్తోంది. ప్రభుత్వాలు అవలంబిస్తున్న నయా ఉదారవాద విధానాల వల్లనే ప్రధానంగా బిఎస్ఎన్ఎల్ బలహీన పడిందనీ, ఈ విధానాలు ప్రైవేటు టెలికం కంపెనీలకు అనుకూలంగానూ ప్రభుత్వ సొంత కంపెనీ బిఎస్ఎన్ఎల్‌కు వ్యతిరేకంగానూ వున్నాయని అర్థమవుతోంది. కంపెనీ ఏర్పాటు సమయంలో ఇచ్చిన హామీకి వ్యతిరేకంగా యాక్సెస్ డెఫిసిట్ ఛార్జీల రద్దు, డిఓటికి బిఎస్ఎన్ఎల్ చెల్లించే లైసెన్సు ఫీజు తిరిగి చెల్లింపు, గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న సర్వీసుల వల్ల బిఎస్ఎన్ఎల్‌కు కలుగుతున్న నష్టాలను యూనివర్సల్ సర్వీసు ఆబ్లిగేషన్ ఫండ్ నుండి ఉదారంగా చెల్లించకపోవడం వల్లనే ప్రధానంగా బిఎస్ఎన్ఎల్‌కు నష్టాలు కలుగుతున్నాయి. ప్రభుత్వం తమ బిఎస్ఎన్ఎల్ ఏర్పడేటపుడు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ పై సౌకర్యాలనన్నింటినీ పునరుద్ధరించాలని మేం కోరుకుంటున్నాం.

బిఎస్ఎన్ఎల్ సర్వీసుల నాణ్యతాలోపాలకు ప్రధానంగా మొబైల్ పరికరాలు, బ్రాడ్‌బ్యాండ్ మోడెమ్, డ్రాప్‌వైరు, కేబుల్ తదితరాల వాటి సరఫరా సక్రమంగా లేకపోవడమే ప్రధాన కారణం. బిఎస్ఎన్ఎల్ దగ్గర తగిన నిధులు వుండి కూడా, టెండర్లను సరిగా పిలిచి ఫైనలైజ్ చేసిన తర్వాత కూడా ప్రైవేటు టెలికం కంపెనీల ఒత్తిడి మేరకు 2006లో టెండర్లను ప్రభుత్వం రద్దు చేసింది. అవసరాలకు తగినట్లుగా అప్పుడు పరికరాల సరఫరా టెండరు జరిగి వుంటే టెలికం రంగంలో బిఎస్ఎన్ఎల్ మొదటి స్థానంలో వుండి వుండేది. ఇప్పటికైనా ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్‌కు జాతీయ బ్యాంకులలో ఋణాలు ఇప్పించడం ద్వారా తగిన పరికరాలు కొనుక్కొని సర్వీసుల నాణ్యత పెంచుకునేలా సహాయపడాలి.

అలాగే బిఎస్ఎన్ఎల్ నుండి ప్రత్యేకంగా టవర్ కంపెనీ ఏర్పాటు, 20,000 కోట్లు అప్పులలో వుండే ఎంటిఎన్ఎల్‌ను బిఎస్ఎన్ఎల్‌లో విలీనం లాంటి బిఎస్ఎన్ఎల్‌కు నష్టం కలిగించే ప్రక్రియలను ప్రభుత్వం ఉపసంహరించాలి.

ఈ పరిస్థితులలో ప్రభుత్వం ఈ క్రింది చర్యలు తీసుకోవడం ద్వారా బిఎస్ఎన్ఎల్‌ను పరిపుష్టి చేయాలనీ, ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా చేయాలనీ మేం కోరుతున్నాం.

1. అనేక నెలలుగా బిఎస్ఎన్ఎల్‌లో భర్తీ కాకుండా వున్న సిఎండి, రెండు డైరెక్టరు పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.
2. బిఎస్ఎన్ఎల్‌తో అనుబంధ కంపెనీల ఏర్పాటు విరమణ. బిఎస్ఎన్ఎల్‌లో బిబిఎన్ఎల్ విలీనం.
3. గ్రామీణ ప్రాంత సర్వీసుల వల్ల బిఎస్ఎన్ఎల్‌కు కలిగే నష్టం ప్రభుత్వం భరించాలి.
4. ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ బలోపేతానికి, ఆప్టికల్ కేబుల్ నెట్‌వర్క్ విస్తృతం చేయడానికి తగిన నిధుల సమకూర్పు.
5. డిఓటి నుండి బిఎస్ఎన్ఎల్ పేరు మీదకు ఆస్తుల బదిలీ.
6. బిఎస్ఎన్ఎల్ మరియు ఎంటిఎన్ఎల్ విలీన ప్రతిపాదన విరమణ.
7. బిఎస్ఎన్ఎల్‌కు ఉచితంగా స్పెక్ట్రమ్ కేటాయింపు.
8. బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ విస్తరణ కోసం నిధులు.
9. బిఎస్ఎన్ఎల్ 4జి సర్వీసుల ప్రారంభానికి అనుమతి.

10. బ్రాడ్‌బ్యాండ్ వైర్‌లెస్ యాక్సెస్ స్పెక్ట్రమ్ తిరిగి ఇచ్చివేసినందున బిఎస్ఎన్ఎల్‌కు స్పెక్ట్రమ్ ఛార్జీలు 6734 కోట్లు తిరిగి వెంటనే చెల్లింపు.

11. కొత్త సిబ్బంది నియామకం.

12. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు నిర్బంధంగా, ఎంటిఎన్ఎల్/బిఎస్ఎన్ఎల్ సర్వీసులు వాడేలా ఉత్తర్వులు.

బిఎస్ఎన్ఎల్ బలోపేతానికి తగిన చర్యలు వెంటనే తీసుకోవాలనీ, తద్వారా భారత ప్రజలకు మరిన్ని సేవలు అందేలా చూడాలని కోరుతున్నాం.

| వ.సం. | పేరు | నివాసం | సంతకం |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |